జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం 07 నవంబర్ 2026 పేజీలు:09



సోలార్ మోడల్ విలేజ్‌గా వెన్నచేడ్ ఎంపిక

- నూతన హై వోల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, అనంత లక్ష్మారెడ్డి

(ప్రజా జ్యోతి) నవంబర్ 6:

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామం సోలార్ మోడల్ విలేజ్‌గా ఎంపిక కావడంతో గ్రామంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు నూతన హై వోల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు.

- మిగతా 2 లో

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- 78వ కార్మిక కోడ్ అమలు చేయాలి

"ఎమ్మెల్యే విజయుడుకి వినతిపత్రం అందజేసిన ఎన్ .హెచ్ ఎం జే .ఏ సి ప్రతినిధులు.. డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే"



ఆలంపూర్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడుని ఎన్ హెచ్ ఎం జేఏసీ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ ఎన్. హెచ్ .ఎం పరిధిలో గత 20 ఏళ్లుగా 78 కేటగిరీల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు.



అదేవిధంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

- మిగతా 2 లో

ప్రజా సంక్షేమ పథకాల్లో వేగం పెంచాలి

- జిల్లాల్లో అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులకు దిశానిర్దేశం

- అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో)

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు.

- మిగతా 2 లో



ప్రజా సంక్షేమ పథకాల్లో వేగం పెంచాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగావిద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి, వీబీ-జీ రామ్ జీ తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైల్వే, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై జిల్లాలవారీగాసమీక్షలోఅదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం వివిధ శాఖల అధికారులు, ఆర్డీవోలు తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, తాగునీటి సరఫరాకు చేపడుతున్న ముందస్తు చర్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, బులేట్ రైల్వే, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పనులు, భూసేకరణ ప్రక్రియ తదితర అంశాల వివరాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ నమగ్ర శిక్ష అభియాన్ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, బ్రేక్‌ఫాస్ట్, యూనిఫామ్‌ల పంపిణీ, పాఠశాల భవనాల నిర్మాణాలు, వివిధ అభివృద్ధి పనులు, కేటాయించిన నిధుల వినియోగంపై సమీక్షించారు.విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా జిల్లాల అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను అంచనా వేసి, నీటి ట్యాంకులు, బోర్లు, ఇతర నీటి వనరులను పరిశీలించాలని ఆదేశించారు.మరమ్మతులకు గురైన బోర్లను వెంటనే రిపేర్ చేయడంతో పాటు, తాగునీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఉపాధి పనులను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి, కూలీలకు అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పనుల అమలులో సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకునేలా అవసరమైన సహకారం అందించాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. నిర్మాణ దశలవారీగా పురోగతిని పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని



ఆదేశించారు.అదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో వారి సొంత ఇళ్లలో దీపావళి పండుగ వేడుకలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరేలా నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాల్లో కొనసాగుతున్న రైల్వే, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఇతర అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఆయా ప్రాజెక్టుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

మొదటిపేజీ తరువాయి



అదేవిధంగా 78వ కార్మిక కోడ్ అమలు, ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాల చెల్లింపు, 5 శాతం ఇంక్రిమెంట్, 8 శాతం లాయల్టీ బోనస్, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించాలని ప్రధాన డిమాండ్లను ఎమ్మెల్యే విజయుడు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యే విజయుడు సానుకూలంగా స్పందించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగాగత రెండు దశాబ్దాలుగా వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఎం జేఏసీ ప్రతినిధులు కోరారు.

సోలార్ మోడల్ విలేజ్‌గా వెన్నచేడ్ ఎంపిక

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన ట్రాన్స్‌ఫార్మర్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెన్నచేడ్ గ్రామం సోలార్ మోడల్ విలేజ్‌గా ఎంపిక కావడం సంతోషకరమని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ చెన్నకేశవులు, మేకల సాయిలు, పులిందర్ రెడ్డి, రాములు గౌడ్, పెద్దాపురం చెన్నయ్య, శ్రీనివాస్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా సంజీవ్ ముదిరాజ్‌కు అవకాశం కల్పించాలి!

- బీసీ ఉద్యమాలకు, సామాజిక న్యాయానికి పెద్దల సభలో గొంతుక కావాలి

- పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం డిమాండ్

మహబూబ్‌నగర్ నవంబర్ 06 (ప్రజా జ్యోతి బ్యూరో):

గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ స్థానాన్ని స్థానిక బీసీ సమాజంలో బలమైన నాయకుడిగా, ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌కు కేటాయించాలని పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప మాట్లాడారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, కళలు, సహకార ఉద్యమం, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష అనుభవం, సేవలందించిన వ్యక్తులకు శాసన మండలిలో గవర్నర్ నామినేటెడ్ సభ్యులుగా అవకాశం కల్పించే నిబంధన ఉందని తాయప్ప పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి, బీసీ సామాజిక ఉద్యమాలకు కృషి చేస్తున్న సంజీవ్ ముదిరాజ్ పేరును పరిశీలించాలని కోరారు.సంజీవ్ ముదిరాజ్ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు మండల, నియోజకవర్గ, బూత్ స్థాయిల్లో పార్టీ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించడం, యువత, మహిళలకు ప్రాధాన్యత కల్పించడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.అదేవిధంగా విద్యార్థి ఉద్యమాలు, మహిళా సాధికారత ఉద్యమాలు, ముఖ్యంగా బీసీ హక్కుల సాధన ఉద్యమాల్లో సంజీవ్ ముదిరాజ్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో మహబూబ్‌నగర్ ప్రాంతం నుంచి నాయకత్వ బాధ్యతలు నిర్వహించి యాత్ర విజయవంతానికి తనవంతు కృషి చేశారని గుర్తుచేశారు.



బీసీల సమస్యలకు పెద్దల సభలో ప్రాతినిధ్యం అవసరం

సంజీవ్ ముదిరాజ్‌కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు అవకాశాలు, మహిళల ప్రాతినిధ్యం, నిరుద్యోగ సమస్యలు, ముదిరాజ్ సామాజిక వర్గానికి సంబంధించిన బీసీ డీ నుంచి బీసీ ఏ వర్గీకరణకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలను శాసన మండలిలో బలంగా వినిపించే అవకాశం ఉంటుందని తాయప్ప అభిప్రాయపడ్డారు.బీసీ సమాజానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించడంతో పాటు సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనకు కృషి చేసే నాయకుడికి పెద్దల సభలో అవకాశం కల్పించడం సముచితమని పేర్కొన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర ప్రభుత్వం సంజీవ్ ముదిరాజ్ సేవలను గుర్తించి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానానికి ఆయన పేరును సిఫారసు చేయాలని పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం తరఫున డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి నాయకులు అశోక్, కిషోర్, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

తులాభార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

- సత్యమ్మ -- నర్సింహులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

మహబూబ్‌నగర్ నవంబర్ 06 (ప్రజా జ్యోతి బ్యూరో):

జిల్లా హన్వాడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ దాసరి పెంటయ్య తల్లిదండ్రులు సత్యమ్మ -- నర్సింహులు దంపతులకు నిర్వహించిన తులాభార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ .విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యమ్మ -- నర్సింహులు దంపతులను ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించి కార్యక్రమంలో పాల్గొన్నారు.



పర్యావరణహిత దీపావళితో కాలుష్యానికి చెక్!

- సహజ పదార్థాలతో ప్రమిదల తయారీపై విద్యార్థినులకు అవగాహన

- ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'ఎకో ఫ్రెండ్లీ దీపావళి' వర్క్‌షాప్

మహబూబ్‌నగర్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో):

పండుగల సంబరాలు పర్యావరణానికి హాని కలిగించకుండా జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ అన్నారు.స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), మహబూబ్‌నగర్‌లో శుక్రవారం ఉదయం వృక్షశాస్త్ర విభాగానికి చెందిన ఎకో క్లబ్ ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకొని 'ఎకో ఫ్రెండ్లీ దీపావళి' అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బంకమట్టి, గోధుమపిండి, నారింజ, నిమ్మ పండ్ల తొక్కలు, ఉసిరి ఫలాలతో రూపొందించిన వినూత్నమైన ప్రమిదలను ప్రదర్శించారు. సహజ పదార్థాలతో తయారుచేసిన ఈ ప్రమిదలు పర్యావరణానికి అనుకూలంగా ఉండటమే కాకుండా కాలుష్యాన్ని తగ్గించడంలో ఉపయోగపడతాయని నిర్వాహకులు వివరించారు. అనంతరం నీటితో నింపిన బీకర్ల ఉపరితలంపై గానుగ నూనెను ఉపయోగించి దీపాలను వెలిగిస్తూ వినూత్న ప్రయోగాన్ని ప్రదర్శించారు. సంప్రదాయ పద్ధతులకు పర్యావరణహిత ఆలోచనలను జోడించి దీపావళిని ఎలా జరుపుకోవచ్చో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ.. దీపావళి హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన పండుగని, అలాంటి పండుగలను పర్యావరణానికి హాని కలిగించని సహజ పదార్థాలతో తయారుచేసిన ప్రమిదలను ఉపయోగించి జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఎకో క్లబ్ సభ్యులు డా. జె. శ్రీదేవి, డా. కె. సుధీర్, డా. ఐ. శ్రీవాణి, డా. కె. శ్వేతారాణి, డా. ఎస్. త్రివేణి, డా. బి. మధుసూదన్ తదితర అధ్యాపకులు, వివిధ తరగతులకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

అద్దె భవనంలోనే ట్రిపుల్ ఐటీ.. సొంత భవనం ఎప్పుడొస్తుంది.?

- విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- విద్యా ప్రమాణాలు, వసతులపై ఆరా..

శాశ్వత భవనం నిర్మించాలని విద్యార్థుల విజ్ఞప్తి





మహబూబ్‌నగర్ నవంబర్ 06 (ప్రజా జ్యోతి బ్యూరో):

జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలో రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో అద్దె భవనంలో కొనసాగుతున్న రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ట్రిపుల్ ఐటీ కళాశాలను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి విద్యాభ్యాసం, బోధనా ప్రమాణాలు, హాస్టల్ వసతి సౌకర్యాలు, ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులకు సంబంధించి పలు ప్రశ్నలు వేయగా విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల విషయ పరిజ్ఞానం, విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ఆధునిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల వినియోగాన్ని పరిమితం చేసుకొని విలువైన సమయాన్ని చదువు, నైపుణ్యాభివృద్ధికి కేటాయించాలని హితవు పలికారు.

సొంత భవనం నిర్మించండి.. విద్యార్థుల విజ్ఞప్తి

కాగా, కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో అద్దె భవనంలోనే తరగతులు నిర్వహిస్తున్నామని విద్యార్థినీ, విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. శాశ్వత భవనం లేకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. కళాశాలకు సొంత భవనం నిర్మించి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ట్రిపుల్ ఐటీ కళాశాలకు శాశ్వత భవనం అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందనే అంశం ఈ పర్యటనతో మరోసారి చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రవణ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎం.డి. షకీల్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ స్వాతి, ఏవో అర్జున్ కుమార్, ఎస్‌డబ్ల్యూఓ రాముడు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం

- సాయి నగర్ ప్రజలకు ఉపయోగం - మాజీ కౌన్సిలర్ నిర్మల బాలరాజ్

నాగర్ కర్నూల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో)

నాగర్ కర్నూలు జిల్లా ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని, రెండవ వార్డ్ సాయిరాం టాకీస్ ఆపోజిట్ ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా లక్ష్మీ గణపతి సూపర్ మార్కెట్ను శుక్రవారం





ఘనంగా మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ ప్రారంభించారు. కాలనీవాసులు సూపర్ మార్కెట్ను సందర్శించి, కొనుగోలు చేసి నిత్యవసర సరుకులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం..అభినందనీయమని మహిళలు కొనియాడారు. ప్రారంభోత్సవంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్, సుంకరి మహేష్, సుంకరి లింగం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మృతి చెందిన కురుమంతు కుటుంబానికి నాయకుల పరామర్శ

కేటీ దొడ్డి నవంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల కేంద్రానికి చెందిన కురుమంతు (48) గురువారం రాత్రి నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ,ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు దిందప్ప,సీనియర్ నాయకులు మసీద్ తాయప్ప, విష్ణు,సురేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



సల్కర్‌పేట్ గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు!

- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో

- సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

(ప్రజా జ్యోతి), గండీడ్

గండీడ్ మండలం సల్కర్‌పేట్ గ్రామంలో అభివృద్ధి పనులకు మరో ముందడుగు పడింది. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామంలో ఘనంగా ప్రారంభించారు.గ్రామంలో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చేపట్టిన ఈ నిర్మాణ పనులతో ప్రజలకు రాకపోకల్లో మరింత సౌలభ్యం కలగనుంది. గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ నిధులు కేటాయించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హేమలత పవన్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సల్కర్‌పేట్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హేమలత పవన్ కుమార్, ఉపసర్పంచ్ నల్ల నవీన్, కపులపూర్ ఉపసర్పంచ్ శ్రీను గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కే. పవన్ కుమార్, ప్రభు నాయక్, కోశాధికారి ఛత్రపతి శ్రీనివాస్, ఏ. నవీన్ రెడ్డి, పి. నవీన్ యాదవ్, నల్ల వీరేశం, ఈ. రవి గౌడ్, జె. ప్రవీణ్, గ్రామ పెద్దలు నల్ల శంకరయ్య, నల్ల ఆనందం, ద్యావరి హన్మయ్య, వి. సత్యం తదితరులు పాల్గొన్నారు.



అధికారులు ఆఫీసులకే పరిమితం కావొద్దు.. క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సిందే!

- ఎల్-నినో ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలి.. వీబీజీరాంజీ అమలులో నిర్లక్ష్యం వద్దు

- పెండింగ్ ఫైళ్లపై అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సీరియస్.. అధికారులకు కీలక ఆదేశాలు

మహబూబ్‌నగర్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రభుత్వ కార్యాలయాల్లోనే కాలం గడపకుండా అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, సమయపాలనలో అలసత్వం సహించేది లేదని హెచ్చరిస్తూ జిల్లా, మండల స్థాయి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎల్-నినో ప్రభావాలు, వీబీజీరాంజీ అమలు, కోర్టు కేసులు, ప్రజావాణి అర్జీలు, పెండింగ్ ఫైళ్లు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన సమీక్షించారు.

ప్రతిరోజూ క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి

మండల స్థాయి అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు ప్రతిరోజూ ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకున్న అనంతరం కార్యాలయ విధులకు హాజరుకావాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు సైతం తమ క్షేత్రస్థాయి పర్యటనల వివరాలతో కూడిన టూర్ డైరీలను ప్రతి నెల తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు.

కోర్టు కేసుల్లో నిర్లక్ష్యం వద్దు

కోర్టు కేసులపై అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని, నిర్ణీత గడువులోగా కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించారు. కోర్టు ధిక్కరణ కేసులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, కేసుల ప్రస్తుత స్థితిగతులను సంబంధిత వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసి నవీకరించాలని సూచించారు.

ఎల్-నినో ప్రభావాలపై ముందస్తు కార్యాచరణ

ఎల్-నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక తదితర సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజావాణి అర్జీలు, పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజావాణి, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందే విజ్ఞప్తులు, ఇతర ముఖ్యమైన అంశాలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను సోమవారం లోపు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఆలస్యంగా హాజరయ్యే, ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరయ్యే అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు.

ప్రతి బుధవారం మండలాల సందర్శన

మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రతి బుధవారం తమకు కేటాయించిన మండలాలను తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. ఎంపీడీఓలు ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ శాఖల పనితీరు, పెండింగ్ సమస్యలపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతికి సంబంధించిన నివేదికలను సేకరించి ప్రత్యేక అధికారులు సమగ్రంగా సమీక్షించాలని సూచించారు. తమ మండల పర్యటన వివరాలను ముందుగానే సంబంధిత ఎంపీడీఓలకు తెలియజేయాలని స్పష్టం చేశారు.

సమావేశాలకు గైర్హాజరు, సమయపాలన లోపం వద్దు

కలెక్టరేట్‌లో నిర్వహించే సమీక్ష సమావేశాలకు సంబంధిత



శాఖాధిపతులు తప్పనిసరిగా హాజరుకావాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. సమావేశాల సమయంలో సెల్‌ఫోన్లను సైలెంట్ మోడ్‌లో ఉంచాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఈఓ (జెడ్పీ)/డీపీఓ, డీఆర్‌డీఓ, డీహెచ్ఎస్ఓ, డీపీఏహెచ్ఓ, డీఏఓ, మిషన్ భగీరథ ఈఈ, పంచాయతీరాజ్ ఈఈ, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఈసీలు, టీఏలు, ఎఫ్ఏలు, సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సృజనాత్మకతకు సైన్స్ ఫెయిర్‌లు వేదికలు: మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి

- జడ్చర్లలో శ్లోక స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభం..

విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి అభినందించిన మాజీ మంత్రి





మహబూబ్ నగర్ సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి బ్యూరో):

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్‌ల వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి అన్నారు.జడ్చర్ల పట్టణంలోని శ్లోక స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించి, వాటి పనితీరు, ఉపయోగాలు, రూపకల్పనకు సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ ఆలోచనలకు సృజనాత్మకతను జోడించి రూపొందించిన ప్రాజెక్టులను చూసి ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనలు పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా సరికొత్త ఆవిష్కరణలకు విద్యార్థులు శ్రీకారం చుట్టాలని సూచించారు. భవిష్యత్తులో సమాజానికి, దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేసే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యాలు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని డా. సి. లక్ష్మారెడ్డి సూచించారు.

ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభకు ‘పయనీర్’ వేదిక.!

- ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా సర్కారు విద్యార్థుల విజయాలు

- ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం..

విద్యార్థుల భవిష్యత్తుకు ‘మహబూబ్‌నగర్ ఫస్ట్’ భరోసా: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ నవంబర్ 06 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లోనూ అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన ప్రోత్సాహం, నాణ్యమైన శిక్షణ అందిస్తే ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల విద్యార్థులకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా నిర్వహిస్తున్న పయనీర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానం చేసి, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. గత మూడేళ్లుగా ప్రతి సంవత్సరం వంద మందికి పైగా విద్యార్థులు వివిధ ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశాలు పొందే స్థాయికి చేరుకోవడం పయనీర్ కార్యక్రమం విజయానికి నిదర్శనమన్నారు. ప్రత్యేక శిక్షణ అందించేందుకు ముందుకొచ్చిన వాగ్దేవి, ప్రతిభ, రిషి జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలల అధ్యాపకులను కేటాయించి నెలల తరబడి ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా ప్రత్యేక కోచింగ్ అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సైతం అనేక ఇబ్బందులను అధిగమిస్తూ కళాశాల సమయం ముగిసిన తర్వాత అదనంగా రెండు గంటల పాటు శిక్షణ పొందడం వారి పట్టుదలకు నిదర్శనమన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం కలిసినప్పుడే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.



వైద్యం నుంచి ఇంజినీరింగ్ వరకు.. ఉచిత ప్రవేశాలతో విద్యార్థుల విజయాలు

పయనీర్ శిక్షణ పొందిన విద్యార్థులు వైద్య, ఇంజినీరింగ్, నర్సింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ, బయోటెక్నాలజీ తదితర ప్రొఫెషనల్, సాంకేతిక కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. నగరంలో టాస్క్ ద్వారా కంప్యూటర్ పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కూడా అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలను మరో పదేళ్ల పాటు కొనసాగించగలిగితే వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో విద్య ద్వారా గొప్ప మార్పు తీసుకురావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

డిగ్రీలే కాదు.. నైపుణ్యాలూ అవసరం

విద్యార్థులు ప్రస్తుతం సాధించిన విజయమే అంతిమ లక్ష్యంగా భావించకుండా, భవిష్యత్తుకు తొలి అడుగుగా చూడాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించే మూడు, నాలుగేళ్ల సమయం ఎంతో విలువైనదని, ఇతర ఆకర్షణలకు దూరంగా ఉంటూ చదువుపైనే ఏకాగ్రత చూపాలన్నారు. కేవలం డిగ్రీలు పొందడమే కాకుండా, ఎంచుకున్న కోర్సుల్లో లోతైన విషయ పరిజ్ఞానాన్ని సంపాదించి, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించు



కోవాలని సూచించారు. క్రమశిక్షణతో ముందుకు సాగుతూ తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, చదువుకున్న కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలోని బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించి స్వశక్తితో నిలబడి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనకు దాతలు, విద్యాసంస్థల యాజమాన్యాలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు సమష్టిగా సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పయనీర్ ప్రత్యేక శిక్షణ ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత, డీఐఈఓ చిలుక రమణి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అలీముద్దీన్, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి, ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, రిషి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకటయ్య, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, కార్పొరేటర్లు అనుప ఆంజనేయులు, ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ ఏర్పుల నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఉపాధ్యక్షుడు సిరిగిరి మురళి, తుప్పలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కేటాయింపునకు ముందు మిల్లుల్లో తనిఖీలు చేపట్టాలి

- మిల్లర్ల అక్రమాలకు సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్‌కు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల వినతి

వనపర్తి, నవంబరు 6 (ప్రజాజ్యోతి):

జిల్లాలోని అన్ని రైస్ మిల్లుల్లో ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించిన తర్వాతే 2026-27 ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపులు చేపట్టాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ.. కొందరు మిల్లర్లు చేస్తున్న అక్రమాలకు సివిల్ సప్లయ్స్ అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీనివల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. సివిల్ సప్లయ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి క్లీన్‌చిట్ ఇచ్చినప్పటికీ, విజిలెన్స్ తనిఖీల్లో వేలాది ధాన్యం బస్తాలు తక్కువగా ఉన్నట్లు వెల్లడైందని పేర్కొన్నారు. ధాన్యం కేటాయింపులకు ముందు అన్ని మిల్లుల్లో మరోసారి భౌతిక తనిఖీలు నిర్వహించాలని, అక్రమాలకు పాల్పడిన మిల్లర్లతో పాటు వారికి సహకరించిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన మిల్లర్లకు న్యాయం జరగడంతో పాటు ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయుడు, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

- సీఎస్ సంజయ్ జాజు

- నిధుల వినియోగంలో జాప్యం వద్దు..

జనవరి మొదటి వారంలోగా గరిష్ట వ్యయం సాధించాలి

- తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి





మహబూబ్‌నగర్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించేందుకు జిల్లాల పనితీరును మరింత మెరుగుపరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అభివృద్ధి పనుల పురోగతిలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ, విబిజి రాంజీ, చేయూత పింఛన్ల దరఖాస్తుల విచారణ, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, డీఆర్వో ఏ. నిర్మల, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిధుల ఖర్చులో వెనుకబాటుపై సీఎస్ ఆరా

సమగ్ర శిక్ష, పీఎం శ్రీ పథకాల కింద కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని సీఎస్ ఆదేశించారు. జనవరి మొదటి వారంలోగా నిధుల వ్యయాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. పీఎం శ్రీ పథకానికి రూ.538 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు కాలేదని పేర్కొన్నారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.1,763 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు కేవలం రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 794 పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ఫలితాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు తదితర సదుపాయాల కల్పనకు సమగ్ర శిక్ష, విబిజి రాంజీ పథకాలను సమన్వయం చేసుకోవాలని సూచించారు.

పాఠశాలల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ

అధికారులు తరచూ పాఠశాలలను సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని సీఎస్ సూచించారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు యూనిఫారాలు, పాఠశాల కిట్లు అందించేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ

వేసవి కాలం ముగిసే వరకు ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎస్ స్పష్టం చేశారు. నీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ నీటి వనరులను వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన చోట ప్రైవేట్ బోర్‌వెల్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడంతో పాటు కొత్త బోర్‌వెల్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.
ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి తాగునీటి కమిటీలను ఏర్పాటు చేసి, వారానికోసారి సమావేశమై పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్లు, బహిరంగ బావులకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లలో ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి వృథాను అరికట్టాలని, అక్రమ కనెక్షన్లు, ట్యాపింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విబిజి రాంజీతో 12 కోట్ల పనిదినాల లక్ష్యం

విబిజి రాంజీ పథకం ద్వారా చేపట్టే పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, మార్చి నెలాఖరు నాటికి రాష్ట్రవ్యాప్తంగా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యాన్ని సాధించాలని సీఎస్ తెలిపారు. ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను చేపట్టి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వేగం పెంచాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సీఎస్ ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, మొదటి విడతలో మరో లక్ష ఇళ్ల మంజూరు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని పేర్కొన్నారు. 'మన ఇసుక -- మన వాహనం' యాప్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, సిమెంట్ బస్తాను రూ.230కే అందించే సబ్సిడీ ప్రయోజనం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కేంద్ర పథకాల అమలుపై ప్రత్యేక నిఘా

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనలో ప్రతి జిల్లా మెరుగైన ఫలితాలు సాధించాలని సీఎస్ సూచించారు. కేంద్ర పథకాల పురోగతి ముఖ్యమంత్రి డాష్‌బోర్డులో నమోదవుతున్నందున అధికారులు ఎప్పటికప్పుడు వివరాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.
ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఎస్ స్పష్టం చేశారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య

చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

వెన్నచేడ్,(ప్రజా జ్యోతి):

గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్‌తో మాట్లాడి చిన్నారులకు ప్రతిరోజూ అందిస్తున్న పౌష్టికాహారం, ఆహార మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ చిన్నారులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. “నేటి చిన్నారులే రేపటి భావి భారత పౌరులు. వారి ఆరోగ్యం, ఎదుగుదల మనందరి బాధ్యత” అని సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య పేర్కొన్నారు.



అమరవీరుల ఆశయ సాధన కోసం విప్లవకారులు కంకణబద్ధులు కావాలి

సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోవర్ధన్ పిలుపు

జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సభ

ఆలంపూర్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నవంబర్ 6న అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోవర్ధన్ మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి కోసం తమ నిండు ప్రాణాలను అర్పించిన అమరవీరుల ఆశయ సాధన కోసం కంకణబద్ధులు కావడమే నేటి విప్లవకారుల ముందున్న ప్రధాన కర్తవ్యమని పిలుపునిచ్చారు. అదేవిధంగావిప్లవోద్యమంలో నేలకొరిగిన వీరులందరినీ స్మరించుకుంటూ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని వారు కలలుగన్న సమసమాజ స్థాపన కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్. శ్రీనివాస్, జిల్లా



అధ్యక్షులు జమ్మిచేడ్ కార్తీక్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హలీం పాషా, వనపర్తి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, పి .వై. ఎల్ జిల్లా అధ్యక్షులు దానయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కోల అంజనేయులు ,రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం

- భయాందోళనలో విద్యార్థులు- మధ్యాహ్న భోజనంలో పురుగులు

- తాగునీటికి కరువు- బల్మూర్ ప్రభుత్వ హైస్కూల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఏఐఎస్ఎఫ్

నాగర్ కర్నూల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో)

బల్మూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శిథిలావస్థకు చేరిన భవనంలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విద్యను అభ్యసిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పాఠశాలలోని ఒక భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని ప్రమాదకర పరిస్థితి నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. భవనం పరిస్థితిపై విద్యార్థులు పలుమార్లు సంబంధిత విద్యాధికారులకు, ఎంఈఓ, డీఈఓలకు తమ సమస్యలను వివరించి విన్నవించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం చూపకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని అన్నారు.ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో వినియోగించే నీటి విషయంలోనూ తీవ్రమైన సమస్య నెలకొన్నదని, విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించడంలో యంత్రాంగం విఫలమైందని విమర్శించారు.ఒకవైపు కూలిపోయే స్థితిలో ఉన్న భవనం, మరోవైపు నాణ్యత లేని మధ్యాహ్న భోజనం, ఇంకోవైపు నీటి సమస్యలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగాఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. బల్మూరు ప్రభుత్వ హైస్కూల్ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎంఈఓ, డీఈఓ తక్షణమే స్పందించాలని డిమాండ్



చేశారు. ప్రమాదకరంగా ఉన్న పాఠశాల భవనాన్ని వెంటనే పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే తాత్కాలికంగా సురక్షితమైన తరగతి గదులు ఏర్పాటు చేసి, శాశ్వత భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతా ప్రమాణాలతో అందించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, సురక్షితమైన తాగునీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను



తక్షణమేపరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బల్మూరు మండల కేంద్రంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, విద్యార్థుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు సంతోష్, అవినాష్, చరణ్, విజయ్, పవన్, పి. స్వాతి, అశ్విని, పల్లవి, అంజలి, సంధ్య, సౌమ్య, శరత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

శనివారం 07 నవంబర్ 2026

సైన్స్ సమాజ అభివృద్ధికి, మానవ ప్రగతికి నిదర్శనం

- విద్యార్థులు పరిశోధనలు, నూతన ఆవిష్కరణలపై ఆసక్తి పెంచుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో)

సైన్స్ సమాజ అభివృద్ధికి, మానవ ప్రగతికి నిదర్శనంగా దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని, పరిశోధనాత్మక ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఆయన సూచించారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, సైన్స్ రంగంలో తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 32వ జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు, వారి సృజనాత్మకతను వెలికితీయడానికి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు తమ పరిసరాల్లోని సమస్యలను గుర్తించి, వాటికి శాస్త్రీయ పరిష్కారాలను అన్వేషించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. పాఠ్యపుస్తకాల్లోని అంశాలను కేవలం చదవడానికే పరిమితం కాకుండా, ప్రయోగాలు, పరిశీలనలు, పరిశోధనల ద్వారా వాటిపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు.సైన్స్ అనేది కొత్త విషయాలను తెలుసుకోవడానికి, సమాజంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి ఉపయోగపడే ముఖ్యమైన సాధనమని తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, సైన్స్ రంగంలో



కొత్త ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

జిల్లా స్థాయి సైన్స్ కాంగ్రెస్‌లో విజేతలకు బహుమతులు

జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో విద్యార్థులు తమ పరిశోధనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు. వివిధ అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు.

విజేతల వివరాలు ఇలా ఉన్నాయి

మొదటి బహుమతి: రంజిత్, సుశాంత్ --- శాంతినికేతన్, తిమ్మాజిపేట.రెండవ బహుమతి: టీ. నవీన్, జీ. రాజు --- సిద్ధార్థ విద్యాలయం, తెలకపల్లి.మూడవ బహుమతి: అక్షయ, తేజస్విని --- జీఎన్ఆర్ ఆదిత్య, అచ్చంపేట.నాల్గవ బహుమతి: గౌతమి, అక్షిత --



– కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), నాగర్ కర్నూల్. రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్‌కు నాలుగు ప్రాజెక్టుల ఎంపికజిల్లా స్థాయిలో ఎంపికైన అత్యుత్తమ నాలుగు ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో ప్రదర్శించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి ఎం. శైలజ తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో తమ పరిశోధనలను ప్రదర్శించే అవకాశం లభించిందని అన్నారు.విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ, పరిశోధనాత్మక ఆలోచనలతో మరిన్ని నూతన ఆవిష్కరణలు చేయాలని ఆమె సూచించారు. సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు తమ ఆలోచనలను ఇతరులతో పంచుకునే అవకాశం లభిస్తుందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.అంతకుముందు శ్రీపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలను డిఇఓ రమేష్ కుమార్ తనిఖీ చేసి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ కిరణ్, జీహెచ్ఎం లత, జిల్లా సైన్స్ అధికారి ఎం. శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- కరువు నివారణ చర్యలు చేపట్టాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశా నాయక్

నాగర్ కర్నూల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో)

కేంద్ర ప్రభుత్వము రైతాంగాను దివాలా తీసే విధంగా కేంద్రంలో చట్టాలు తీసుకు రావడం రైతాంగానికి వ్యతిరేకమని తెచ్చిన నల్ల చట్టాలను పునరుద్ధరించాలని ఆలోచనలను ఉపసంహరించుకోవాలని లేనిచో రైతాంగం తిరుగుబాటు చేయక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశా నాయక్ హెచ్చరించారు.లింగాల మండలంలోని రాయవరం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నలగొండ జిల్లాల్లో జరిగే 36వ రైతు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని ఈ చింత ప్రచారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశ నాయక్ మాట్లాడుతూ... వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డ నల్లగొండ జిల్లాల్లో అఖిలభారతం కిసాన్ సభ 36వ మహాసభలు ఈనెల 15 నుండి 18వ తేదీ వరకు జరుగుతున్నాయి ఈ మహాసభలకు రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. 15వ తేదీన భారీ బహిరంగ సభ లక్షలాదిమందితో ఉంటుందని వారు తెలిపారు. ఇప్పటికే ఎలెన్నో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు వచ్చి రైతులు వేసుకునే పంట చేతికి రాకుండా ఎందుకో పోయి తీవ్ర నష్టాల్లో ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని మన జిల్లాల్లో కూడా 20 మండలాలకు గాను 13 మండలాలు కరువు జిల్లాలుగా ప్రకటించారు మిగతా మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రకటించిన కరువు మండలాల్లో వాణిజ్య పంటలకు ఎగరకు 50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని ఆహార పంటలకు 25వేల చొప్పున ఎకరాకు పరిహారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు మండలాలు ప్రకటించిన వాటికి కేంద్ర ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయలు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో రైతాంగం దివాలా తీసే స్థితిలో పాలకులు నెట్టివేయబడుతున్నారని వాటిని కాపాడేటందుకు రైతాంగాన్ని గట్టి ఎక్కించేటందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టకపోతే రైతాంగం సంక్షోభం ఏర్పడి ఆహార ధాన్యాలు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వారు అన్నారు. అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించడానికి రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. సిసిఐ ఐకెపి, పిఎసిఎస్ దాన్యం కొనుగోలు కేంద్రాలలో జరిగే అక్రమాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని రైతులు పండించే పండ్లు కూరగాయలు పత్తి



మిర్చి తదితర పంటలకు గిట్టుబాటు ధర లభించే విధంగా రైతాంగాన్ని చైతన్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు, పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు, వ్యవసాయానికి సబ్సిడీలను పెంచాలని రైతులను రుణ విముక్తులను చేయాలని తెలంగాణ రైతు సంఘం కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్, రైతు సంఘం నాయకులు స్వామి దేవుడు శ్రీను భాగ్యమ్మ లక్ష్మమ్మ రైతులు తదితరులు ఉన్నారు.